కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ


చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

శంషాబాద్‌: పేదింటి ఆడబిడ్డల వివాహాలకు ఎలాంటి భారం కలుగకుండా వారికి ప్రభుత్వం అండగా ఉంటోందని రాజేంద్రనగర్‌ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌ అన్నారు. శంషాబాద్‌ మున్సిపాలిటీ, గ్రామీణ ప్రాంతాల లబ్ధిదారులు మొత్తం 48 మందికి కల్యాణలక్ష్మి చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఆర్థికంగా వెనకబడిన కుటుంబాలకు కల్యాణలక్ష్మి పథకం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్‌ నిబంధనలు పాటించాలి

మణికొండ: వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్‌ నిబంధనలు తప్పక పాటించాలని.. అలాంటప్పుడే ప్రమాదాలను విజయవంతంగా నివారించవచ్చని సొసైటీ ఫర్‌ సైబర్‌ సెక్యూరిటీ, సైబరాబాద్‌ ట్రాఫిక్‌ పోలీస్‌ సిబ్బంది సీతా వడ్డెరే, వి.నవీన్‌చారి, మల్లేశ్వర్‌రావు, మస్తాన్‌ వలి, శివనాగేశ్వర్‌రావు అన్నారు. మణికొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు వారు గురువారం ట్రాఫిక్‌ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రోడ్డుపై ఎప్పుడూ ఎడమవైపు ప్రయాణించాలని, ద్విచక్ర వాహనం నడిపితే హెల్మెట్‌, కార్లు నడిపే వారు సీటు బెల్టు పెట్టుకోవాలన్నారు. సెల్‌ ఫోన్‌లలో మాట్లాడుతూ వాహనాలను నడిపితే ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు. రోడ్లపై మలుపులు, వేగ నిరోధకాల నియమాలను పాటించాల్సిన భాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఇటీవల కాలంలో నిర్లక్ష్యంతో వాహనాలు నడిపి ప్రమాదాల బారిన పడిన వారి వీడియోలను ప్రదర్శించారు. ప్రధానోపాధ్యాయుడు వి.నిరంజన్‌, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గుంతల రోడ్లకు మరమ్మతులు


పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్‌ అర్చన జయప్రకాశ్‌

రాజేంద్రనగర్‌: భారీ వర్షాల నేపథ్యంలో ప్రధాన రహదారులతో పాటు అంతర్గత బస్తీల్లో రోడ్లు పూర్తిగా గుంతలమయంగా మారాయని ప్రస్తుతం ప్యాచ్‌వర్క్‌ను చేపడుతున్నట్లు రాజేంద్రనగర్‌ డివిజన్‌ కార్పొరేటర్‌ అర్చన జయప్రకాశ్‌ అన్నారు. ప్రధాన రహదారులపై ఏర్పడిన గోతుల కారణంగా ప్రమాదాలు చోటు చేసుకోవడంతో పాటు స్థానికులకు ఇబ్బందికరంగా మారాయని వెల్లడించారు. సమస్య తన దృష్టికి రాగానే జీహెచ్‌ఎంసీ అధికారులతో మాట్లాడి ప్యాచ్‌ వర్క్‌ పనులను వెంటనే ప్రారంభించినట్లు తెలిపారు. ప్యాచ్‌వర్క్‌ పనులు పూర్తయితే ఆయా ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలు తీరుతాయన్నారు. వర్షాకాలం పూర్తయిన వెంటనే ఆయా ప్రాంతాల్లో మరోసారి పర్యటించి కొత్త సీసీ రోడ్డు, బీటీ రోడ్లను వేసేందుకు కృషి చేస్తానన్నారు.

చెత్తను స్వచ్ఛ ఆటో కార్మికులకు అందించాలి


పనులను పరిశీలిస్తున్న కమిషనర్‌ శరత్‌చంద్ర

బండ్లగూడ: ప్రజలు తమ ఇంట్లోని చెత్తను నిత్యం ఇళ్ల వద్దకు వచ్చే చెత్త సేకరణ కార్మికులకు అందించాలని బండ్లగూడ జాగీర్‌ మున్సిపల్‌ కార్పొరేషన్‌ కమిషనర్‌ బి.శరత్‌చంద్ర సూచించారు. కార్పొరేషన్‌ పరిధిలోని 16వ డివిజన్‌ లక్ష్మీనర్సింహస్వామి కాలనీలో తడి, పొడి చెత్తపై ప్రజలకు అవగాహన కల్పించారు. అండర్‌ గ్రౌండ్‌ డ్రైనేజీ క్లీనింగ్‌ ప్రక్రియను పరిశీలించి అవసరమైన సలహాలు, సూచనలు అందజేశారు. డిప్యూటీ ఈఈ జి.యాదయ్య, ఏఈఈ వి.రాజ్‌కుమార్‌, జి.వెంకట్‌రెడ్డి, వార్డు ఆఫీసర్‌, బిల్‌ కలెక్టర్లు, వర్క్‌ ఇన్‌స్పెక్టర్లు, ఆర్పీలు, శానిటరీ జవాన్లు, సిబ్బంది పాల్గొన్నారు.

నియామకం


డాక్టర్‌ శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న సంఘ సభ్యులు

శంషాబాద్‌: మిషన్‌ మోదీ రాష్ట్రీయ సంఘ్‌ ట్రస్టు జాతీయ కార్యదర్శిగా శంషాబాద్‌ పట్టణానికి చెందిన మోర్ట్‌ స్వచ్ఛం సంస్థ వ్యవస్థాపకుడు డాక్టర్‌ ఎ.శ్రీనివాస్‌ నియమితులయ్యారు. ఈ మేరకు సంస్థ జాతీయ వర్కింగ్‌ ప్రెసిడెంట్‌ సంజయ్‌ఠాగూర్‌ ఆయనకు నియామకపత్రాన్ని అందజేసి సన్మానించారు. ఎలాంటి లాభాపేక్ష లేకుండా రెండు దశాబ్దాలుగా స్వచ్ఛంద సేవలందిస్తున్నందుకు ఆయనను తమ ట్రస్టులో భాగస్వామిగా చేసుకున్నట్లు ప్రకటించారు.

కుండపోత.. గుండెకోత!

సెల్లార్లను ముంచెత్తిన వరద | జలమయమైన రోడ్లు.. రాకపోకలు బంద్‌


అలకాపూర్‌ టౌన్‌షిప్‌లో అపార్ట్‌మెంట్‌లోకి వస్తున్న వరదనీరు


శ్రీరాంనగర్‌ కాలనీలోని ఓ అపార్ట్‌మెంట్‌లో ద్విచక్రవాహనాలు

మణికొండ: రోజంగా ఉక్కపోతగా ఉన్న వాతావరణం సాయంత్రానికి ఒక్కసారిగా చల్లబడి కొద్ది పాటి వర్షం కురిసింది. మరో గంట తరువాత ఏకంగా కుండపోతగా భారీ వర్షం కురవటంతో మణికొండ, నార్సింగి మున్సిపాలిటీల పరిధిలో పలు రోడ్లు జలమయం అయ్యాయి. గంట వ్యవధిలోని 10 సెంటీమీటర్ల భారీ వర్షం కురవటంతో జంట మున్సిపాలిటీలు అతలాకుతలం అయిపోయాయి. పలు అపార్ట్‌మెంట్‌లలోకి వరద నీరు చేరటంతో విద్యుత్‌ సరఫరా నిలిచిపోయింది. మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని పంచవటి కాలనీ చౌరస్తాలో రోడ్డుపై నడుములోతు వరద నీరు పారటంతో రాకపోకలకు ఇబ్బంది కలిగింది. అలకాపూర్‌ టౌన్‌ షిప్‌, శ్రీరాంనగర్‌, మణికొండ గార్డెన్స్‌, మణికొండ గ్రామం, అంజలిగార్డెన్‌, బాలాజీనగర్‌ కాలనీలలో పలు అపార్ట్‌మెంట్‌లు, గృహాల్లోకి వరద నీరు చేరింది. విషయం తెలుసుకుని విద్యుత్‌ అధికారులు, సిబ్బంది విద్యుత్‌ సరఫరాను నిలిపివేసి ప్రమాదాలను నివారించారు. దాంతో వాటిల్లో ఉన్న ద్విచక్ర వాహనాలు, కార్లు నీటిలో మునిగి పోయాయి. వెంకటేశ్వర కాలనీలో ఓ గోడ కూలి కారుపై పడింది. నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని గండిపేట, కోకాపేట రోడ్లు, గౌలిదొడ్డి రోడ్లపై పెద్ద ఎత్తున వరద నీరు పారటంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మణికొండ, నార్సింగి మున్సిపాలిటీల పరిధిలో కురుస్తున్న భారీ వర్షాలకు మున్సిపల్‌ కార్యాలయాల్లో డిజాస్టర్‌ సిబ్బందిని, కాల్‌ సెంటర్‌లను ఏర్పాటు చేశారు. అత్యవసర సమయంలో మణికొండ మున్సిపాలిటీ పరిధిలో ఫోన్‌ 18005997575, నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు 91215 31904 నెంబర్‌లకు ఫోన్‌ చేయాలని కమిషనర్‌లు కోరారు. మరో రెండు రోజులు భారీ వర్షాలు ఉన్నాయని వాతావరణ శాఖ తెలిపిందని, ప్రజలు అవసరం అయితేనే బయటకు రావాలని వారు సూచించారు.


పంచవటి కాలనీ ప్రవేశంలో వరద నీటిలో నిలిచిపోయిన కారు


మౌంట్‌ లిటెరా జీ స్కూల్‌ బ్యాడ్మింటన్‌ కోర్టులోకి వచ్చిన వరద నీరు


అలకాపూర్‌ టౌన్‌షిప్‌లో నీట మునిగిన విద్యుత్‌ మీటర్లు


ఈవీవీ కాలనీలో అపార్ట్‌మెంట్‌ సెల్లార్‌లో నీటిలో మునిగి కారు


మై హోం అవతార్‌ గేటెడ్‌ కమ్యూనిటీ ముందు పారుతున్న వరద నీరు

అపార్ట్‌మెంట్‌లలో చిక్కుకున్న ప్రజలు

కుండపోత వర్షంతో వరద నీరు రోడ్లపై పొంగి ప్రవహించింది. మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని అలకాపూర్‌ టౌన్‌షిప్‌, ఈవీవీ కాలనీ, శ్రీరాంనగర్‌ కాలనీ, వెంకటేశ్వర కాలనీలలో పలు అపార్ట్‌మెంట్‌లలోకి వరద నీరు వచ్చి చేరింది. దాంతో విద్యుత్‌ మీటర్లు, కార్లు, ద్విచక్ర వాహనాలు మునిగి పోయాయి. విద్యుత్‌ ప్రమాదం పొంచి ఉన్న విషయాన్ని గమనించి పలు అపార్ట్‌మెంట్‌ల వాచ్‌మెన్‌లు ముందుగానే విద్యుత్‌ సరఫరాను నిలిపివేయగా మరి కొన్ని అపార్ట్‌మెంట్‌లకు విద్యుత్‌ సిబ్బంది సరఫరాను నిలిపివేశారు. అపార్ట్‌మెంట్‌లలో ఉన్న ప్రజలు బయటకు రాలేక, చీకట్లో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్లు, అపార్ట్‌మెంట్‌లలోకి చేరిన నీటిని తోడేందుకు మణికొండ మున్సిపల్‌ కమిషనర్‌ డి.ప్రదీప్‌ కుమార్‌తో పాటు పూర్తి స్థాయి సిబ్బంది ప్రయత్నిస్తున్నారు. పలు కాలనీల ప్రజలు సైతం అపార్ట్‌మెంట్‌లలో చిక్కుకు పోయిన వారికి అవసరమైన వస్తువులను బయట నుంచి అందిస్తున్నారు. శుక్రవారం ఉదయం వరకు అపార్ట్‌మెంట్‌లలోని నీటిని తోడి వారిని బయటకు తెస్తామని అధికారులు, ఆయా కాలనీల వాసులు తెలిపారు. పలు కాలనీల్లో నిలిచిపోయిన విద్యుత్‌ సరఫరాను అధికారులు, సిబ్బంది పునరుద్ధరించే పనులను చేపట్టారు.

–మణికొండ


కోకాపేట నీటిని తొలగిస్తున్న అధికారులు, సిబ్బంది


మణికొండలో రోడ్డుపై నీటిని తోడించేస్తున్న మున్సిపల్‌ కమిషనర్‌, ఏఈలు


ఈవీవీ కాలనీలో ఓ అపార్ట్‌మెంట్‌లో నీట మునిగిన కారు

హిమాయత్‌సాగర్‌ గేటు ఎత్తివేత


క్రస్ట్‌ గేట్ల వద్ద పూజ చేస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌ తదితరులు

బండ్లగూడ: ఎగువ ప్రాంతంలో కుండపోతగా కురుస్తున్న వర్షాలకు వరద నీరు ఈసీ వాగు గుండా వచ్చి హిమాయత్‌సాగర్‌ జలాశయంలోకి వస్తోంది. దీంతో గురువారం రాత్రి జలమండలి అధికారులు రాజేంద్రనగర్‌ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌తో కలిసి జలాశయం ఒక క్రస్ట్‌ గేటు రెండు ఫీట్ల మేర ఎత్తి నీటిని ఈసీ నదిలోకి వదిలారు. నది పరీవాహక ప్రాంతాల ప్రజలను మున్సిపల్‌ అధికారులు అప్రమత్తం చేశారు. జలాశయం పూరిస్థాయి నీటి మట్టం 1763.50 అడుగులు కాగా ప్రస్తుత నీటి మట్టం 1762.70 అడుగులు ఉంది. ఇన్‌ఫ్లో 350 క్యూసెక్కులు ఉండగా అవుట్‌ఫ్లో 1000 క్యూసెక్కులు ఉందని జలమండలి డీజీఎం గోవింద్‌గౌడ్‌ వివరించారు.

ఘనంగా చేనేత దినోత్సవం



పద్మశాలీ ట్రస్ట్‌ భవనం వద్ద సంఘం సభ్యులు

మైలార్‌దేవ్‌పల్లి: మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌ పరిధిలోని భావన రుషి కాలనీలో శ్రీ మార్కండేయ పద్మశాలీ ట్రస్ట్‌ భవనం ఆవరణలో జాతీయ చేనేత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ పద్మశాలీ ఉపాధ్యక్షుడు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. సహాయ కార్యదర్శి కాశీగారి యాదగిరి పద్మశాలి జెండాను ఎగరవేశారు. సంఘం సహాయ కార్యదర్శి దొంగత రాజు, ఉస్కామూరి విజయ్‌ కుమార్‌, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి సామల యాదయ్య, జిల్లా యువజన అధ్యక్షుడు కొంపల్లి జగదీష్‌, ట్రస్ట్‌ ప్రతినిధులు బిర్రు రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

చేనేత కార్మికులకు సన్మానం...

రంగారెడ్డి జిల్లా చేనేత విభాగం అధ్యక్షుడు మస్నా రవికుమార్‌ ఆధ్వర్యంలో గాంధీభవన్‌లో జరిగిన కార్యక్రమంలో చేనేత కార్మికులను ఘనంగా సన్మానించారు. చేనేత విభాగం రాష్ట్ర వర్కింగ్‌ ప్రెసిడెంట్‌ చిప్ప వెంకటేశ్వర్లు, చేనత కార్మికులకు చేనేత టవల్స్‌ కప్పి సన్మానించారు. రాష్ట్ర జనరల్‌ సెక్రటరీ అంకం శ్రీనివాస్‌, గ్రేటర్‌ హైదరాబాద్‌ మాజీ మహిళా అధ్యక్షురాలు మచ్చ వరలక్ష్మి, చేనేత విభాగం జనరల్‌ సెక్రటరీ కరుణశ్రీ, రంగారెడ్డి జిల్లా చేనేత విభాగం జనరల్‌ సెక్రటరీ బొల్ల వెంకటేశ్వర్లు, వేముల విష్ణు నేత, సురపల్లి మార్కండేయ, సింగం శేఖర్‌ నేత పాల్గొన్నారు.

మొక్కల పంపిణీ


అసిస్టెంట్‌ కమిషనర్‌ చంద్రశేఖర్‌, ఆర్వో శివకుమార్‌, వార్డు ఆఫీసర్‌ గీత, రాజు, వనజ, జవాన్‌ సురేష్‌ తదితరులు పాల్గొన్నారు.

బండ్లగూడ: తెలంగాణ ప్రభుత్వం తలపెట్టిన వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా బండ్లగూడ జాగీర్‌ మున్సిపల్‌ కార్పొరేషన్‌ 8వ వార్డులోని భవానీ కాలనీలో ఇంటింటికీ మొక్కలను పంపిణీ చేశారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా కాలనీలలో మొక్కల పంపిణీని చేపడుతున్నామని అధికారులు తెలిపారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించి పచ్చదనాన్ని తద్వారా పర్యావరణాన్ని సంరక్షించాలని కోరారు. కాలనీ అధ్యక్షుడు అశోక్‌, మున్సిపల్‌

సండిగా రక్షాబంధన్‌

రాజేంద్రనగర్‌: తెలంగాణ సామాజిక స్టూడెంట్‌ ఆర్గనైజేషన్‌ ఆధ్వర్యంలో రాజేంద్రనగర్‌లోని ప్రభుత్వ జూనియర్‌ కళాశాల, వివిధ స్కూళ్లల్లో రక్షాబంధన్‌ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఆర్గనైజేషన్‌ అధికార ప్రతినిధి మానాజీ రమేశ్‌ గౌడ్‌ మాట్లాడుతూ... రక్షాబంధన్‌ అన్నా చెల్లెల అనుబంధానికి నిదర్శనమన్నారు. ఆర్గనైజేషన్‌ ప్రతినిధులు చందు, గణేష్‌ తదితరులు పాల్గొన్నారు.

నేడు విగ్రహ ప్రతిష్ఠాపన

మణికొండ: నార్సింగి మున్సిపాలిటీ, మంచిరేవులలోని శ్రీ రుక్మిణీ, సత్యభామ సమేత వేణుగోపాలస్వామి ఆలయం ఆవరణలో జగన్నాథ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన పూజలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. అందులో భాగంగా రెండవ రోజు గురువారం ఉదయం విగ్రహాలకు అభిషేకం, ధాన్యాదివాసం, శేయనాదివాసం, హవనం తదితర విశేష పూజలను నిర్వహించారు. జగన్నాథుడి విగ్రహాన్ని శుక్రవారం ఉదయం 10 గంటలకు ప్రతిష్ఠించనున్నారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని అర్చకులు రాజగోపాల స్వామి కోరారు.

ఇంటిపై కూలిన ఆలయ ప్రహరీ

తప్పిన పెను ప్రమాదం



మణికొండ: మణికొండ మున్సిపాలిటీ పుప్పాలగూడలో కాశీ విశ్వేశ్వరాలయం దేవాలయం ప్రహరీ పక్కనే ఉన్న ఓ ఇంటిపై కూలింది. గురువారం కురిసిన భారీ వర్షానికి ప్రహరీగోడ తడిసి పక్కనే ఉన్న ఓ ఇంటిపై కూలినట్లు స్థానికులు తెలిపారు. ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేక పోవటంతో ప్రాణాపాయం తప్పిందని గ్రామస్తులు తెలిపారు. అప్పటి వరకు అక్కడే ఆడుకున్న ముగ్గురు పిల్లలు అప్పుడే బయటకు వెళ్లటంతో పెనుప్రమాదం తప్పిందన్నారు. అదే ఇంట్లో ఓ గదిలో చిక్కుకు పోయిన వృద్ధురాలిని బస్తీ వాసులు బయటకు తీసుకొచ్చారు. కూలిన ఇల్లు పుప్పాలగూడ వీఆర్‌ఏ దని తెలుసుకుని మున్సిపల్‌ కమిషనర్‌ డి.ప్రదీప్‌ కుమార్‌, మాజీ చైర్మన్‌ కె. నరేందర్‌, రెవెన్యూ అధికారులు పరిశీలించి తగు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. భారీ వర్షాలకు చిత్రపురి కాలనీలోని ఖైరోస్‌ స్కూల్‌ పాఠశాల ప్రహరీ కూలింది. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదు.

తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన


అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిమ్స్‌ వైద్య కళాశాల వైద్య సిబ్బంది

శంషాబాద్‌ రూరల్‌: తల్లిపాలతో నవజాత శిశువులకు అంటువ్యాధుల నుంచి నివారించవచ్చు.. తల్లీ బిడ్డ సాన్నిహిత్యాన్ని మెరుగు పరిచి మానసిక సమాజాభివృద్ధికి దోహదపడతాయని జిమ్స్‌ వైద్య కళాశాల వైద్యులు సూచించారు. ఐసీడీఎస్‌, జిమ్స్‌ హోమియోపతి వైద్య కళాశాల, ఆస్పత్రి ఆధ్వర్యంలో గురువారం మండలంలోని మదన్‌పల్లి, పాల్మాకుల, మేకలబండతండాలో తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిపాల ఆవశ్యకతను వైద్యులు వివరించారు. గర్భిణులు, బాలింతలు, శిశువుల మనుగడ, పోషణకు తల్లిపాలతో పాటు పౌష్టికాహారం ఎంతో ముఖ్యమని తెలిపారు. రోగ నిరోధక శక్తి పెంపొందించటం, సరైన ఎదుగుదలకు ఉపయోగపడుతుందన్నారు. పాలిచ్చే తల్లులకు రొమ్ము కేన్సర్‌ వచ్చే అవకాశాలు తక్కువగా ఉంటాయన్నారు. ఆరు నెలల వరకు శిశువుకు ప్రత్యేకంగా తల్లి పాలు ఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా ఆరు నెలలు నిండిన చిన్నారులకు సామూహిక అన్నప్రాసనం, 3 ఏళ్ల దాటిన పిల్లలకు సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. వైద్యులు డాక్టర్‌ భవ్యశ్రీ, శివాని, సభా, ఐసీడీఎస్‌ సూపర్‌వైజర్‌ జ్ఞానేశ్వరి, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు, మహిళలు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన



రాజేంద్రనగర్‌: కాలనీలు, బస్తీలనే తేడా లేకుండా అన్ని ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల సత్వర పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నామని రాజేంద్రనగర్‌ ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్‌ అన్నారు. గురువారం డివిజన్‌ పరిధిలో రూ. 78 లక్షల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ఆయన కార్పొరేటర్‌ అర్చన జయప్రకాశ్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... సీసీ రోడ్లతో పాటు ప్యాచ్‌వర్క్‌ తదితర పనుల కోసం ప్రత్యేకంగా నిధులను మంజూరు చేయించి పనులను చేపడుతున్నట్లు తెలిపారు. రాజేంద్రనగర్‌ డివిజన్‌ పరిధిలో నెలకొన్న ప్రతి సమస్యనూ పరిష్కరిస్తామని ఆయన స్పష్టం చేశారు. కార్పొరేటర్‌ అర్చన జయప్రకాశ్‌ మాట్లాడుతూ... డివిజన్‌ పరిధిలో మౌలిక వసతుల కోసం ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులను కలిసి నివేదిస్తున్నట్లు వెల్లడించారు. నిధులు మంజూరు కాగానే ఆయా పనులను ప్రారంభిస్తున్నామన్నారు. కాంగ్రెస్‌ పార్టీ డివిజన్‌ అధ్యక్షుడు బొక్క ప్రభాకర్‌ రెడ్డి, నేతలు కోరని బాల్‌రాజ్‌, కె.ఎస్‌.దయానంద్‌, రగడంపల్లి శ్రవణ్‌, సాయి, మల్లి భరత్‌ రెడ్డి, నియోజకవర్గం మహిళాధ్యక్షురాలు పుట్ట రమాదేవి, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

సైనికులకు రాఖీలు కట్టిన విద్యార్థినులు

మణికొండ: గండిపేటలోని మహాత్మాగాంధీ ఇనిస్టిట్యూట్‌ ఆఫ్‌ టెక్నాలజీ(ఎంజీఐటీ) కళాశాల ఎన్‌ఎస్‌ఎస్‌ విద్యార్థినులు సంస్కృతి ఫౌండేషన్‌ ఆధ్వర్యంలో సైనికులకు రాఖీలు కట్టారు. మెహిదీపట్నం రెజిమెంట్‌కు వెళ్లి విద్యార్థినులు సైనికులకు రాఖీలు కట్టి రక్షాబంధన్‌ శుభాకాంక్షలు తెలిపారు. దేశ రక్షణకు జీవితాలను ధారపోస్తున్న సైనికుల సేవలను కొనియాడారు.

